సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ
ఆదివారం | 3 | డిసెంబర్ | 2023

ముంచుకొస్తున్న మిచాంగ్

- అన్నదాతల్లో కలవరం
- అధికారులు అప్రమత్తం
- కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- 37 పునరావాస కేంద్రాలు
- లోతట్టు వాసులను తరలించేందుకు చర్యలు

సాక్షి, అమలాపురం: మిచాంగ్ తుపాను జిల్లాపై ప్రభావం చూపిస్తోంది. తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఖరీఫ్ వరి కోతలు జోరుగా సాగుతున్న సమయంలో వాతావరణ మార్పులతో రైతుల్లో ఆందోళన నెలకొంది. మరోవైపు తుపాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. మిచాంగ్ తుపాను నెల్లూరు– మచిలీపట్నం మధ్య తీరం దాటనున్నందున జిల్లాపై అధిక ప్రభావం పడనుంది. ఇప్పటికే జిల్లాలో సముద్ర తీరం ఉన్న ఐ.పోలవరం, కాట్రేనికోన, ఉప్పలగుప్తం, అల్లవరం, మామిడికుదురు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాల్లో ఈదురు గాలులు బలంగా వీస్తున్నాయి. గాలుల ప్రభావానికి కొబ్బరి చెట్ల నుంచి ఆకులు ఊడి పడుతున్నాయి. అల్లవరం మండలం ఓడలరేవు, కొమరగిరిపట్నం, మలికిపురం మండలం కేశనపల్లి, తూర్పుపాలెం, సఖినేటిపల్లి మండలం అంతర్వేది వంటి ప్రాంతాల్లో సముద్ర కెరటాలు ఆరేడు అడుగుల ఎత్తున ఎగిసిపడుతున్నాయి. కొన్నిచోట్ల సముద్రం ముందుకు చొచ్చుకు వస్తోంది. శంకరగుప్తం, కూనవరం మేజర్ డ్రెయిన్లలోకి సముద్రం నీరు ఎగదన్నుకుని వస్తుండడం చూసి ఆక్వా, వరి రైతులు కలవరపడుతున్నారు.



ఐ.పోలవరం మండలం మురమళ్లలో ధాన్యం ఒబ్బిడి చేస్తున్న వ్యవసాయ కూలీలు

ఆందోళనలో అన్నదాత

తుపానుతో శనివారం రాత్రి 9 గంటల నుంచి వర్షం మొదలైంది. దీంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ రికార్డు స్థాయిలో పండిన విషయం తెలిసిందే. జిల్లాలో తూర్పు, మధ్య డెల్టాలతో కలిపి 1.58 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దిగుబడి అంచనా 4.14 లక్షల మెట్రిక్ టన్నులు. ఇప్పటి వరకూ 80,500 ఎకరాల్లో మాత్రమే వరి కోతలు పూర్తయ్యాయి. ఇందులో మూడు వేల ఎకరాల్లో పంట పనలపై ఉందని అంచనా. సుమారు 60 వేల ఎకరాల పంట ధాన్యం అంటే సుమారు 1.89 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతుల వద్దే ఉందని సమాచారం. తుపాను హెచ్చరికల నేపథ్యంలో రెండు రోజులుగా మెషీన్లతో కోతలు జోరుగా సాగడంతో పాటు ధాన్యాన్ని సాధ్యమైనంత త్వరగా మిల్లులకు పంపించారు. మిగిలిన ధాన్యాన్ని బరకాలు కప్పి కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కోతలు జరగకుంటే ప్రస్తుతానికి వాయిదా వేయాలని ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు.

అంతా అప్రమత్తం

తుపాను నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హిమాన్షు శుక్లాతో పాటు అధికారులు పాల్గొన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులు తలెత్తినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ తుపాను సన్నద్ధతపై సమీక్ష జరిపారు. జిల్లాలో కోస్తా తీరం వెంబడి 37 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని, పల్లపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్ అన్నారు. మత్స్య శాఖ ద్వారా పడవలు ఏర్పాటు చేసి గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. గాలులకు రోడ్లపై చెట్లు పడిపోతే తొలగించేందుకు వీలుగా జేసీబీలు, రంపాలు అందుబాటులో ఉంచాలని, అవసరమైతే ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, లైన్లు వేసేందుకు వీలుగా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి స్టాక్ పాయింట్లలో నిత్యావసరాలు అందుబాటులో ఉంచడంతో పాటు తీరం వెంబడి ఉన్న చౌకధరల దుకాణాల్లో కూడా అవసరమైన సరకుల నిల్వలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, జిల్లా రెవెన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు, ఆర్డీఓ జి.కేశవవర్ధనరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణదాత జగన్ మళ్లీ సీఎం కావాలి


జిల్లాకు చెందిన దంపతులు శబరిమలైకు పాదయాత్ర

అమలాపురం రూరల్: తమ కుమార్తె ప్రాణం కాపాడిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ అల్లవరం మండలం నక్కారామేశ్వరం గ్రామానికి చెందిన కొప్పాడ రాంబాబు శబరిమలైకు పాదయాత్ర చేపట్టారు. వీరి కుమార్తె హనీ(4) అరుదైన వ్యాధితో బాధపడుతోంది. గత ఏడాది సీఎం జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు తన కుమార్తెకు ఆరోగ్య భిక్ష పెట్టాలని ఆయన వినతిపత్రం అందించారు. దీనికి సీఎం జగన్ వెంటనే స్పందించారు. ఏకంగా రూ.కోటి మంజూరు చేశారు. ఇప్పటికే హనీ ఇంజెక్షన్లకు రూ.40 లక్షలు విడుదల చేశారు. మరో రూ.20 లక్షల విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. తమ బిడ్డను ఆదుకున్న జగన్ మరోసారి సీఎం కావాలని నూట ఎనిమిది రోజుల దీక్ష చేసిన రాంబాబు అమలాపురం మండలం ఈదరపల్లి అయ్యప్పస్వామి ఆలయం నుంచి శబరిమలై అయ్యప్ప కొండకు శనివారం పాదయాత్రగా బయలు దేరారు. ఈ యాత్రకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ సంఘీభావం తెలిపారు. రాంబాబు పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని మంత్రి ఆకాంక్షించారు.



పాదయాత్ర చేపట్టిన రాంబాబుకు సంఘీభావం తెలుపుతున్న మంత్రి పినిపే విశ్వరూప్







అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 70133 34629 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష- రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
రామచంద్రాపురం	రూ. 570/-
మండపేట	రూ. 600/-
అమలాపురం	రూ. 1,025/-
రాజోలు	రూ. 530/-

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
గన్నవరం	రూ. 580/-
కొత్తపేట	రూ. 880/-
ముమ్మిడివరం	రూ. 635/-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు
జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

03-12-2023

క్లుప్తంగా

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ఆలయ ముఖ మండపాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

పిఠాపురం: రాష్ట్రంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. తాటిపర్తి అపర్ణాదేవి ఆలయ ముఖ మండపాన్ని కొత్తగా గొల్లప్రోలు 216 జాతీయ రహదారిపై నిర్మించగా దానిని ఆయన శనివారం ప్రారంభించారు. తొలుత మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ మండప నిర్మాణ దాత నాళం నారాయణ రావు (బేబీరావు), తాటిపర్తి సర్పంచ్ కట్టా బుల్లేశ్వరరావు, ఉప సర్పంచ్ దాసం వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్ గారపాటి బుజ్జి, నేమాని ఆదివిష్ణు పాల్గొన్నారు. రీసర్వేలో సమస్యలను పరిష్కరించాలని జెడ్పీటీసీ నాగ లోవరాజు ఆధ్వర్యంలో పలువురు రైతులు మంత్రికి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన సమస్యలు లేకుండా చూస్తున్నామని హామీ ఇచ్చారు.

లోకేష్ యువగళానికి స్పందన కరవు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి స్పందన కరవైందని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు డాక్టర్ చీకటిమిల్లి మంగరాజు అన్నారు. స్థానిక కోటిపల్లి బస్టాండ్ సమీపంలోని మాల మహానాడు జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. సీఎం జగన్ అమ్మఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి సొమ్ము జమ చేస్తున్నారన్నారు. అదే పథకానికి అమ్మకు వందనం అనే పేరు పెట్టి లోకేష్ ప్రచారం చేస్తున్నారన్నారు. ఆయన సభలకు జనం రాకపోగా, వచ్చిన కొద్దిమంది కూడా అదేదో కామెడీ కార్యక్రమంలా చూస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో యువత, మహిళలు, రైతులు, నిరుద్యోగులు ఎంతో దుర్భర పరిస్థితిలో ఉండేవారన్నారు. అన్నివర్గాలూ ఆర్థిక అభ్యున్నతి సాధించేలా సీఎం జగన్ అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు.

వాడపల్లి వాసా.. శ్రీచిద్విలాసా

- భక్తులతో పోటెత్తిన వాడపల్లి క్షేత్రం
- ఒక్కరోజే రూ.34.92 లక్షల ఆదాయం



ప్రత్యేక అలంకరణలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి



వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ

ఆత్రేయపురం: కోరిన కోర్కెలు తీర్చే ఆ ఏడుకొండల స్వామిని భక్తులు మనసారా కొలిచారు.. అత్యంత భక్తిశ్రద్ధలతో పూజించారు.. కోనసీమ తిరుపతిగా ఖ్యాతి కెక్కిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తులతో శోభాయమానంగా మారింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని అర్చకులు పరిమళ వరికంకులు, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఉదయం సుప్రభాత సేవ, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఏడు శనివారాల నోము ఆచరించిన భక్తులు ఏడు ప్రదక్షిణలు చేసి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ ఒక్కరోజే ఆలయానికి వివిధ సేవల ద్వారా రూ.34,92,081 ఆదాయం సమకూరిందని ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. స్వామివారి దర్శనానికి అయ్యప్ప మాలధారులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు ఆలయానికి పెరుగుతున్న రద్దీపై ప్రత్యేక దృష్టి సారించి భక్తులకు ఇబ్బంది రాకుండా చూశారు. అనంతరం ఆలయ ఆవరణలో వేలాది మందికి అన్నసమారాధన నిర్వహించారు. అలాగే పురాణ ప్రసిద్ధి చెందిన ర్యాలి శ్రీ జగన్మోహినీ కేశవస్వామి ఆలయం, ఆత్రేయపురం లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

అమలాపురంలో సినీతారల సందడి

- సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రారంభం
- మంత్రి విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా హాజరు



షోరూమ్‌లో వస్త్రాలను చూపుతున్న సినీ తారలు పాయల్ రాజ్‌పుత్, అనసూయ



షాపింగ్ మాల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యే చిట్టిబాబు, షాపింగ్ మాల్ డైరెక్టర్లు

అమలాపురం టౌన్: సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సంస్థ తమ 33వ బ్రాంచ్‌ను అమలాపురం పట్టణంలో ఏర్పాటు చేసింది. స్థానిక హైస్కూల్ సెంటరులోని బహుళ అంతస్తుల భవనంలో ఈ షాపింగ్ మాల్‌ను శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సినీ తారలు పాయల్ రాజ్‌పుత్, అనసూయ హాజరై సందడి చేశారు. తొలుత షాపింగ్ మాల్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, బేబీ మీనాక్షి దంపతులు, కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంత్రి విశ్వరూప్, కలెక్టర్ శుక్లా మాట్లాడుతూ కోనసీమ జిల్లా ఏర్పాటయ్యాక వస్త్ర శ్రేణిపరంగా మార్కెట్ అవకాశాలు క్రమేపీ పెరుగుతున్నాయన్నారు. సినీ తారలు పాయల్ రాజ్‌పుత్, అనసూయ మాట్లాడుతూ పచ్చని కోనసీమలో వస్త్ర వ్యాపారం కొంత పుంతలు తొక్కుతూ కార్పొరేట్ స్థాయికి ఎదగడం ఈ ప్రాంత అభివృద్ధిలో ఓ భాగమన్నారు. ఇక్కడి ప్రజల ఆదరాభిమానాలు మరువలేమని చెప్పారు. సినీ తారలిద్దరూ షాపింగ్ మాల్‌లోని అన్ని వస్త్ర విభాగాల్లోకి వెళ్లి అక్కడి వస్త్ర రకాలను పరిశీలించారు. ముఖ్యంగా పట్టు చీరల విభాగంలో చీరలతో ఫొటోలకు ఫోజులిచ్చి సందడి చేశారు.

అభిమానులతో సెల్ఫీలు దిగారు. అనంతరం షాపింగ్ మాల్ వెలుపల రోడ్డు చెంత ఏర్పాటు చేసిన వేదికపై సినీ తారలు రాజ్‌పుత్, అనసూయలు వేలాది మంది అభిమానులకు అభివాదం చేశారు. కొద్దిసేపు అభిమానులతో ముచ్చటించారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సంస్థ డైరెక్టర్లు సురేష్ సీర్ల, అభినయ్, రాకేష్, కేశవ్ మాట్లాడుతూ తమ షాపింగ్ మాల్‌లో అన్ని రకాల సంప్రదాయ పట్టు చీరలు, దుస్తులతో పాటు అధునాతన డిజైన్ల వస్త్రాలు, చిన్న పిల్లలకు ఫ్యాన్సీ డ్రెస్సులతో మొత్తంగా సర్వ వస్త్ర ప్రపంచంలా తీర్చిదిద్దామని చెప్పారు. తొలుత మంత్రి, కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రముఖులను డైరెక్టర్లు స్వాగతించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వార్డు కౌన్సిలర్ వాసర్ల లక్ష్మి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు సంసాని బులినాని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, వాణిజ్య పన్నుల శాఖ అధికారి ఇళ్ల భక్త వత్సలం తదితరులు పాల్గొన్నారు.

శ్రీపీఠంలో 70 కోట్లకు చేరుకున్న కుంకుమార్చనలు

యాగ వేదికను సందర్శించిన మంత్రి ధర్మాన, ఎంపీ గీత



శ్రీపీఠంలో భక్తులనుద్దేశించి మాట్లాడుతున్న పరిపూర్ణానందస్వామి



శ్రీపీఠంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎంపీ వంగా గీత

కాకినాడ రూరల్: రమణయ్యపేటలోని శ్రీపీఠంలో మహాశక్తి యాగం వైభవంగా జరుగుతోంది. శతకోటి లలితా కుంకుమార్చనల్లో భాగంగా 70 కోట్లు పూర్తయ్యాయి. శనివారం 19వ రోజు అధిక సంఖ్యలో మహిళలు కుంకుమార్చనలు చేశారు. పరిపూర్ణానందస్వామీజీ లలితా సహస్రనామాలను పఠిస్తూ ఈ పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశక్తి యాగం విజయవంతంగా జరుగుతుందని, మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారన్నారు. మరో 11 రోజుల్లో మహాశక్తి యాగం పూర్తవుతుందన్నారు. 13న పూర్ణాహుతితో యాగం ముగిస్తుందని, ఆ రోజు మహిళలు స్వయంగా తయారు చేసి తీసుకొచ్చిన బూరెలతో నైవేద్యం సమర్పిస్తామన్నారు. మహాశక్తి యాగం కుంకుమార్చనలను రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎంపీ వంగా గీత సందర్శించారు. ఐశ్వర్యాంబిక సమేత సుందరేశ్వరస్వామిని, లలితాంబవారిని వారు దర్శించుకున్నారు. పరిపూర్ణానందస్వామీజీతో కొద్దిసేపు మాట్లాడారు. యాగంలో భాగంగా ఉదయం శ్రీపెదంబదూరు పీఠాధిపతి సూరిబాబు సుందర చైతన్యానంద ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. సాయంత్రం కోటి దీపోత్సవ వేదికలో సాంస్కృతిక కార్యక్రమాలు, అనంతరం దీపోత్సవం నిర్వహించారు. రాత్రి బగళాముఖి హోమం జరిగింది.

లోగుట్టు బయటపడింది

- పురుగు మందుల డబ్బాల్లో మద్యం
- అక్రమార్కుల కొత్త పంథా
- చివరికి పోలీసులకు చిక్కిన వైనం



మద్యం సీసాలు, నిందితులను చూపుతున్న పోలీసులు

నిడదవోలు/ పెరవలి: అక్రమార్కులు కొత్త పంథాలో తమ పనులను చక్కబెట్టేస్తున్నారు.. ఎవరికీ అనుమానం రాకుండా లోగుట్టుగా తమ పని కానిచ్చేస్తున్నారు. చివరికి పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. నిడదవోలు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ కె.వీరబ్రహ్మం కథనం ప్రకారం.. రావులపాలేనికి చెందిన లంక దామోదర్, ముమ్మిడివరప్పాడుకు చెందిన ఉందుర్తి సూరిబాబులు కొంత కాలం కిందట రావులపాలెం మండలం రావులపాడులో ఒక షాపును అద్దెకు తీసుకున్నారు. వీరు యానాం వెళ్లి అక్కడ చీప్ లిక్కర్‌ను తక్కువ ధరకు కొని దాని పురుగు మందు డబ్బాల్లో నింపుకొని ఇక్కడకు తీసుకువచ్చి నిల్వచేసేవారు. తరువాత లిక్కర్ బాటిళ్లలో మద్యం నింపి అమాయకులకు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

గుంటూరు నుంచి ఖాళీ 180 ఎంఎల్ క్వార్టర్ బాటిళ్లు, విజయవాడ నుంచి బాటిల్స్ మూతలను కొనుగోలు చేసేవారు. కంప్యూటర్‌పై లేబుల్స్ తయారు చేసి కలర్ ప్రింట్ తీసి వాటిని సీసాలకు అంటించి ఎవరికీ అనుమానం రాకుండా చూసేవారు. యానాం నుంచి తీసుకువచ్చిన చీప్ లిక్కర్‌ను ఆ బాటిళ్లలో నింపి విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో రావులపాడు నుంచి 74 లిక్కర్ బాటిళ్లను మోటార్ సైకిల్‌పై తరలిస్తుండగా పెరవలి మండలం నల్లాకులవారిపాలెంలో జాతీయ రహదారిపై నిందితులు ఇద్దరినీ శుక్రవారం రాత్రి నిడదవోలు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ కె.వీరబ్రహ్మం తన సిబ్బందితో పట్టుకున్నారు. హెడ్ కానిస్టేబుళ్లు ఎస్.గంగన్నదొర, కె.శ్రీనివాస్, కానిస్టేబుళ్లు కె.లోకేశ్వరరావు, కె.సత్యనారాయణ ఎస్.దేవి తదితరులు పాల్గొన్నారు.

తిరుమల విద్యాసంస్థల అధినేతకు పితృ వియోగం



నున్న చంద్రశేఖర్ రావు (ఫైల్)

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు గ్రామంలోని తిరుమల విద్యా సంస్థల అధినేత నున్న తిరుమలరావు తండ్రి నున్న చంద్రశేఖర్‌రావు (92) శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. చంద్రశేఖర్‌రావుకు ముగ్గురు కుమారులు నున్న తిరుమల రావు, కృష్ణ, సురేష్, కుమార్తె హేమంతపద్మావతి ఉన్నారు. ఆయన వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినా వారి పిల్లలను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దారు. తన పెద్ద కుమారుడైన నున్న తిరుమలరావు తిరుమల విద్యా సంస్థలను స్థాపించి నేడు ఎంతోమందికి విద్యనందిస్తున్నారు. చంద్రశేఖర్‌రావు పార్థివదేహానికి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, పలువురు ప్రముఖులు, తిరుమల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, గ్రామస్తులు నివాళులు అర్పించారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్



■ DIRECT BTECH from Sunrise University Rajasthan get in 45 Days Only Vijetha Consultancy. Tilak Road Rjy. ✆ : 77029 02818 [R-6365]



GODOWN FOR SALE

■ కాకినాడలో 30 సెంట్లు (1457 చ॥గ॥) లో 8000 చ॥అ॥ మొత్తం లేదా విడిగా (4x365 చ॥గ॥లు) నెలకు 1,00,000 (లక్ష) పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకమునకు కలదు. ✆ : 99493 43008 [R-195]

FLAT FOR SALE

■ 30 లక్షలకే పూర్తి ఫైనాన్స్‌తో పెద్దాపురం సుధ కాలనీలో 3BHK Flat 1200 Sft. కార్ పార్కింగ్‌తో. వివరములకు సంప్రదించండి. ఫోన్: 94408 03936 [V- 2263]

■ 2 BHK Deluxe Flats Near 4th Bridge Konthamuru, RJY. 100% Vastu, Loans Available. Just Call : 86866 70009, 93901 16370 [V-2280]

■ రాజమండ్రి, హుకుంపేట, రైల్వే స్టేషన్ రోడ్‌లో V.V. నగర్‌నందు 1200Sft, 3BHK ఫ్లాట్ కార్ పార్కింగ్, మంచినీరు, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మకము. UDS 23.9 చ॥గ॥. ఫోన్: 99128 12521, 99481 36656 F [V- 2265]

HOUSE FOR SALE

■ రాజమండ్రి కొంతమూరు బ్రిడ్జిదగ్గర RUDA అప్రూవ్డ్ లే అవుట్‌లో E/F 122 & 183 చ॥గ॥లో ఇంజినీర్‌చే నిర్మించిన ఇండివిడ్యువల్ ఇల్లు అమ్మకం. (లోన్ సౌకర్యం) ✆ : 97051 07150 [R-5017]

■ రాజమండ్రి - కొంతమూరు SBI వెనుక W/F 111 చ॥గ॥లో ఇంజనీర్ నిర్మించిన నూతన ఇండివిడ్యువల్ గృహం అమ్మకం. (లోన్ సౌకర్యం) ✆ : 97051 07150 [R-5016]

■ కాకినాడ మాధవపట్నం జగన్నాథ ప్రశాంత ఆశ్రమం దగ్గర N/F రెండు 140 గ॥లలో బిల్డింగ్స్ కట్టి ఇవ్వబడును. & సాయిబాబా గుడి వద్ద S/E కార్నర్‌లో 130 గ॥లు బిల్డింగ్ కన్స్ట్రక్షన్ అవుతున్నది. ఫోన్: 73372 75557 [V- 2240]

■ Rajahmundry Dist Court Near RMC Indp House (Old) 200Sq.yards W/S Corner. Clear Title For sale Rs 80K Per Sq Yard. Negotiable. Ph: 9396227769 [H-189532]

LAND FOR SALE

■ కోరుకొండ మండలం, బొల్లెద్దుపాలెం గ్రామములో 2ఎ॥ 2 కుంచములు వ్యవసాయ భూమి అమ్మకమునకు కలదు. డైరెక్ట్ పార్టీలు మాత్రమే. Cont.: ✆ : 85229 88083 [R-148]

PLOT FOR SALE

■ కొంతమూరు ప్రక్కన గల, ప్రకాష్ ఎంప్లాయిస్ కాలనీ నందు 400 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ స్థలం అమ్మబడును. 8639416076 [G-8072]

■ పెద్దాపురం - రాజానగరం ADB రోడ్డుకు చేర్చి పాండవుల మెట్టకు దగ్గరలో శ్రీ కనకదుర్గ అమ్మవారి గుడి ఎదురుగా SKS బృందావనం గార్డెన్స్‌లో 361 చ॥గ॥ల నార్త్-ఈస్ట్ DTP లే-అవుట్ స్థలం అమ్మబడును. సంప్ర: ✆ : 98483 57299 [R-2024]

TO-LET

■ రాజమండ్రి, తిలక్ రోడ్‌లో లక్ష్మీ డిపార్ట్‌మెంటల్ స్టోర్ ప్రక్క రోడ్‌లో డ్యూప్లెక్స్ బిల్డింగ్ అద్దెకు కలదు. ఆఫీసులకు / ఫ్యామిలీస్‌కు అనుకూలమైనది. ✆ : 94401 77259 [R-197]

■ 3 Bed room with attached baths 1st floor Bhaskar Nagar (independent house) 92913 28926-wap. [R-6353]

■ అమలాపురం కలెక్టరేట్ దగ్గరలో క్రొత్తగా నిర్మించబడిన గృహము నందు 2 BHK గ్రౌండు ఫ్లోరు అద్దెకు కలదు. Cont: 89853 21882 [R-1151422]

TO-LET COMMERCIAL

■ కాకినాడ దేవాలయంవీధిలో గీతామందిరం ప్రక్కన 3 షాపులు (11x15) మరియు షాపులను చేర్చి 4 రూమ్‌లు (400 Sft.) షాపుతో గాని, గొడౌన్‌కు విడిగా గాని అద్దెకు ఇవ్వబడును. ✆ : 99631 37447 [R-191]



■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6348]

FOR SALE

■ కాయిన్స్, నోట్లు సేకరించే వారికి 200 దేశాల ఫారిన్ కరెన్సీనోట్లు, కాయిన్స్ అమ్మకమునకు కలవు. కావలసినవారు సంప్రదించండి. ✆ : 98486 03079 [R-1151818]

క్యాటరింగ్

■ *** కార్తీక వనభోజనాలకు, ఇతర విందులకు, టిఫిన్ & భోజనం ఏర్పాటు • ఫంక్షన్ హాల్స్/ స్థిరాస్తి / ఫైనాన్స్,యాత్రలు / హిందూ వివాహ వేదిక ఏర్పాటు. ✆ : 94912 91376 [R-201]

BUSINESS OFFER



■ స్త్రీ/పు. చిన్నపెట్టుబడితో మీఇంటివద్దే రెడీమేడ్ మసాలాటీ/ గ్రీన్‌టీ/ కాఫీ/ న్యూట్రిషన్ డ్రింక్స్ తయారు / ప్రమోట్ చేస్తూ 25000/- అపై ఫిక్స్‌డ్ సంపాదన పొందండి. Ph: 7013544075 / 7386275652 [H-793438]

MARRIAGE BUREAU



■ అన్నికులముల వారికి ఫస్ట్ & సెకండ్ లేటు వయస్సు వారికి సంబంధాలు చూడబడును మరియు హిందు & క్రిస్టియన్ కాకినాడ ఆదివారం బయోడేటా ఫ్రీగా తీసుకోబడును. ✆ : 99498 61499 [R-1151812]



■ Wanted PHARMA -D Staff to work in Hospital at Tuni, East Godavari District. Further Details Contact : 91212 82909. [NA-6097]

■ Wanted an accountant with 1 to 3 years of experienc in handling accounts - work place RJY- Whatsapp your CV to ✆ : 98484 17368 [R-6360]

■ కాకినాడ, సర్పవరం జం॥ షాపు/ఆఫీస్‌లో చేయుటకు M/F క్లర్క్/గుమస్తాలు మరియు ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో చేయుటకు చెఫ్, ఆటో/కారు డ్రైవర్స్ కావలెను. ✆ : 99493 43008 [R-194]

■ ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీలలో పని చేయడానికి ఇన్సూరెన్స్ మేనేజర్‌గా జాబ్స్ ఉన్నాయి. శాలరీతో పాటుగా మంచి కమీషన్ ఇవ్వబడును సంప్రదించ వలసిన నెంబర్లు 99088 33179 [R-6361]

■ Experienced, Qualified Lady Teachers to teach LKG, UKG & 4th Class All Subjects. Sadhana High School, Tilak St., Kakinada. ✆ : 98482 26333 [R-196]

■ కాకినాడలో డాక్టర్‌గారి దగ్గర డ్రైవర్ కమ్ - P.A గా పనిచేయుటకు అనుభవజ్ఞుడైన డ్రైవర్ కావలెను. కాకినాడలో నివాసం ఉంటున్న వారికి మాత్రమే అవకాశం, మినిమం ఇంటర్ చదివి ఉండి, ఇంగ్లీషు చదవడం, రాయడం రావాలి. పెళ్లి అయ్యినవారు కావాలి. ✆ : 86861 28941 [R-1151831]

■ కాకినాడ ఇంటీరియర్స్ కంపెనీ నందు పని చేయుటకు అనుభవం కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. టూ వీలర్ తప్పనిసరి. ✆ 93464 19999 [B-456]

■ అన్‌లోడర్స్ కావలెను. 8గం॥డ్యూటీ Age: 20-40 yrs, ఆధార్‌కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ కావలెను. మంచిజీతం + ESIC+ PF కలవు. ✆ 9100028528, 7396128206 [G-1410]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు మరియు కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725, 9666114383 [G-781733]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి,స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ:15,000/--40,000/- ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 7995984445 [HA-912]

■ ఓల్డేజ్ హోం, హోంకేర్‌లో పనికి కేర్ టేకర్స్ ANM, GNM, B.Sc నర్సులు M/F వ: 18-30 ఫ్రీ భో, వసతి, శిక్షణ, Q: 10th, Inter, డిగ్రీ, P/F, జీ: 18K-35K. Ph: 9160960943 [H-793498]

■ రెయిన్‌బో కంపెనీలో బుక్స్ మార్కెటింగ్ చేయుటకు కావలెను 10th ఇంటర్ పాస్/ఫెయిల్ కమీషన్ ఇవ్వబడును. 2 వీలర్ కంపల్ సరీ Ph: 9398981980 [H-793500]

■ ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కం॥ల్లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీలు మాత్రమే) కావలెను. డిగ్రీ, 1 సం॥ Exp. జీతం : 12,000 to 15,000 + ఇన్సెంటివ్. ✆ : 99851 59888 [R-140]

■ సత్యం హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలుచేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. KPHB, Hyd. Ph: 8019117633 [HA-906]

■ హైదరాబాద్‌లో వృద్ధులను వారి ఇంట్లోనే ఉండి చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 14-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, 20-50 సం॥ హేమ హోమ్‌కేర్ ఫోన్: 7330751999 [HA-12561]

■ కారు డ్రైవర్ కావలెను. ఆటోమేటిక్ కారు అనుభవం ఉండి విజయవాడలో ఇంటివద్దనే ఉండి డ్రైవింగ్ & ఇంట్లో పనులు చూసుకొనుటకు. రూమ్+భోజనం+మంచి జీతం ✆ 91600 25559 [B-521]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221928]

■ ప్రముఖ బ్యాంకింగ్ అనుబంధ సంస్థ నందు పార్ట్ టైం & ఫుల్ టైం. అవకాశాలు ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ ఏజెంట్స్, రిటైర్డ్ పర్సన్స్, హౌస్‌వైఫ్‌లకు ప్రాధాన్యత వయసు 35 పై Cont: ✆ : 63022 16624, 91826 65855 [R-1151379]

■ మెకానిక్స్, మెకానిక్ హెల్పర్లు కావలెను. జీతం : రూ.15,000/- నుండి రూ.20,000/- వరకు. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. సెల్ : 94909 98888. [R-156]

■ వ్యాన్ డ్రైవర్ కావలెను. జీతం : రూ. 15,000/- + రూ.3,000/- బేటా. కాకినాడ పరిసర ప్రాంతాలలో నివాసం ఉండేవారు మాత్రమే సంప్రదించండి. శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ దగ్గర, మెయిన్‌రోడ్, కాకినాడ. సెల్ : 94909 98888 [R-161]

■ హైదాబాదులో మా ఇంట్లోనే ఉండి వంట పనిచేయుటకు 35 సం॥లు నుండి 50 వయస్సు గల స్త్రీ కావలెను మరియు 3 సం॥ల పాప పనులు చేయుటకు 22 నుండి 45 సం॥లు గల స్త్రీ కావలెను. ✆ : 90638 51568, 73968 44153 [R-193]

■ Wanted Male Office Assistants Qualification : 10th, Age Limit 30 to 45 years. Salary: 10000/- Female Sweepers Salary 8000/-. Working Location: Rajahmundry. Contact Number : 92487 33370 [G-4855]

■ రామకృష్ణ గ్రూపు, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్ వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53690, 96032 03355 [B-1206480]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల కొరకు AGM, GM, మేనేజర్స్, MM, DO, HR, PRO, సూపర్‌వైజర్స్, అడ్మిన్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్, అడ్వైజర్లు, అకౌంటెంట్స్, డ్రైవర్లు, టెలీకాలర్స్, PA/PS, VRS, రిటైర్డ్, Ex. సర్వీస్‌మెన్ మొ॥ వారు M/F కావలెను. భో+ వ+ మంచిజీతం. ✆ 94916 51122, 94918 21122 [B-1206489]

■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు Recruitment Managers, Receptionist, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years Males & Females కావలెను. జీతం : 20k to 30k. Food & Accommodation కూడా కల్పించబడును. ఫోన్: 93914 51032 [V- 797024]

■ ఆటోమేటిక్ (WTC) (ATP) వెండింగ్ మెషీన్స్ వాటర్, టీ, కాఫీ, బాదంమిల్క్, లెమన్‌టీ, బిస్కెట్ ప్యాకెట్ మరియు 4 ఫేవర్స్ పాప్‌కార్న్, ప్రతిరోజు మంచి ఆదాయం 6281971841 చానల్ పార్ట్‌నర్స్, మార్కెటింగ్ టీమ్ కావలెను. [H-788223]

■ రాజమండ్రిలో గల ప్రముఖ ఫర్నీచర్ సంస్థ నందు పనిచేయుటకు 2 సం॥ అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & సేల్స్ గర్ల్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం +ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అర్హత: డిగ్రీ & సేల్స్ గర్ల్స్ అర్హత: ఇంటర్ & 2 సం॥ Tally నందు అనుభవం గల అకౌంటెంట్ (F/M) కావలెను. పార్ట్ టైం & ఫుల్ టైం, ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: 98481 35552, 9848135553 [P-779466]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140,
అమలాపురం- 9705347414, 9705346456, 9848648081, 9010299082.
మండపేట: సెల్: 99516 02941, 08855-233559,
రామచంద్రపురం: సెల్: 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010